# అల్లరి

ALLARI



## చెప్పుకోండి

- చెవుల పక్క నక్కి.. ముక్కు మీదికి ఎక్కుతుంది?

  **- కళ్లజోడు**

- పట్టుకుంటే పిడికెడు.. విడిస్తే ఇల్లంతా?

  **- దీపం**

- మనదొకటి తడవదు, ఎండదు, ఆరదు?

  **- నీడ**

## పెద్దల మాట



దేవుడు ఒక్కడే..
కానీ, మనుషులే
వేరువేరు
పేర్లతో పిలుస్తారు.

**- స్వామి వివేకానంద.**

## మీకు తెలుసా?



నీళ్లలో మునిగినప్పుడు మన కంటిచూపు కాస్త తగ్గినట్టుగా అనిపిస్తుంది. కానీ, పెంగ్విన్ పక్షులకు మాత్రం నేల మీది కంటే.. నీళ్లలోనే కంటిచూపు మెరుగ్గా ఉంటుంది.

## టంగ్ ట్విస్టర్స్



Friendly
fleas and fireflies

## బెంగాలీ కథ

# పనసపండ్లు

**... ✍ పత్తిపాక మోహన్**

**ఎప్పటితీర్గనే** కచేరి అయిపోంగనే.. రాజు కిష్టచంద్ర – గోపాల్ బంద్ ఇద్దరు కలిశి బగీచలకు షికారు వోయిండ్లు. అది పనసపండ్ల బగీచ! అంతట్లకే శెట్లకు పండ్లు యిర్గగాశినయి. బగీచలకు అడుగు వెట్టంగనే.. తియ్యతియ్యగ కమ్మకమ్మగ ఆసన రావట్టింది. గోపాల్‌కు నోట్లె నీళ్లు ఊరవట్టినయి. ఆ అసనకు ఉండవట్టలేక పోతాండు. ఆడున్నది రాజాయె.. అట్లని నోరిడిశి అడుగలేక వోయిండు. ఆశతోని సూసుకుంటనే తిరిగితిరిగి ఇంటికి వేయిండు. పన్నంక గూడ కండ్లల్ల పనస పండ్లే గనవడ వట్టినయి. నోట్లె నీళ్లూర వట్టినయి. తెల్లారి కచేరికి తయారైనంక మీసాలకు, పెదువులకు, శెవులకు ఆవాల నూనె కారెటట్టు పూసుకొని కచేరీకి వోయిండు. నూనెగారుడు సూశి అందరు నవ్వవట్టిండ్లు. రాజు ఇచ్చిత్రంగా జూశి.. ''గోపాల్! నువ్వు నునె గానుగ కాడికి వొయ్యత్తున్నవా ఏంది?'' అంట నవ్వుకుంట అడిగిండు. ''కాదు మారాజా! నిన్న మాపటీలి మీతోని పనస తోటలకు అచ్చిన గదా! ఆ ఆసనకు రాత్రి నిద్రవట్టలే! పనసపండ్లు తిన్నట్టే అనిపిత్తాంది. మరి నూనె వుయ్యకుంట పనసపండ్లను ముట్టుకుంటే కట్టం గదా!? గందుకే.. మల్లగిన కలల తింటె ఎట్ల? గందుకే నుక్సాన్ గాకుంట మొదల్నే నూనె రాసుకున్న!'' అంట జెప్పిండు. గోపాల్ బంద్ ఇకమతు ఎరికైన రాజు.. పది పనసపండ్లు దెప్పిచ్చి.. గోపాల్‌కు ఇచ్చిండుల్ల!



## తేడాలు కనిపెట్టండి



**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

## పూరించండి



_OUSE

W

N

M

**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**

## పద్యం - భావం

**కానివానితోడ గలసి మెలఁగుచున్నఁ**
**గానివానిగానె కాంతు రవనిఁ**
**దాటి క్రింద(బాలు త్రాగిన చందమౌ**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** గౌరవం లేని వారితో కలిసి తిరిగితే.. మిమ్మల్ని కూడా అందరూ గౌరవం లేని వాడిగానే భావిస్తారు. ఎలాగంటే.. తాటి చెట్టు కింద కూర్చొని ఓ వ్యక్తి పాలు తాగుతున్నా.. చూసినవాళ్లంతా అతను కల్లు తాగుతున్నాడనే భావిస్తారు కదా!